క్లుప్తంగా

కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటం



మాట్లాడుతున్న పల్లా దేవేందర్‌రెడ్డి

డిండి: కార్మికుల సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ నిరంతరం పోరాటం చేస్తోందని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం డిండి మండలం కందుకూర్ గ్రామంలో నిర్వహించిన ఆ సంఘం 8వ మహాసభకు ఆయన హాజరై మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులకు ఆన్‌లైన్ విధానం రద్దు చేయాలన్నారు. పోరాటాలు చేసి సాధించుకున్న కార్మికుల సంక్షేమ బోర్డు ప్రస్తుతం సమస్యల వలయంగా మారిందన్నారు. అంతకు ముందు ఆ సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ , నూనె రామస్వామి, ఎండి.మైనొద్దీన్, వెంకటేశ్వర్లు, ప్రవీణ్, సాయిలు, లింగమయ్య తదితరులు పాల్గొనానరు.

మహిళా కార్మికులకు సెలవు ప్రకటించాలి



మాట్లాడుతున్న బైరం దయానంద్

మిర్యాలగూడ : మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ మహిళా కార్మికులకు ప్రభుత్వం సెలవు ప్రకటించాలని సీఐటీయూ మండల కన్వీనర్ బైరం దయానంద్ అన్నారు. ఆదివారం దామరచర్ల మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను అందించాలని, బట్టలు, డ్రెస్‌కోడ్, గ్లౌజ్‌లు, కొబ్బరి నూనె అందించాలన్నారు. కార్యక్రమంలో పాతులోతు విజయ్‌కుమార్, గుండు వెంకటేశ్వర్లు, అక్కెనపల్లి సైదులు, ముడుసు సైదులు, ఎండీ.జైరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

జీవన నైపుణ్యంపై అవగాహన సదస్సు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోకల వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ : విద్యార్థినులు మంచి జీవన నైపుణ్యాన్ని అలవర్చుకుంటే భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండలంలోని అవంతీపురంలో గల కేజీబీవీలో విద్యార్థినులకు జీవన నైపుణ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థినులు పట్టుదల, ఓర్పు, విశ్వాసంతో అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. మొబైల్ కోరల్లో బాల్యం చిక్కుకుందని, దీని ద్వారా బాల్యంతోనే హింసాత్మక ప్రవర్తనకు గురవుతున్నారని, ఆన్‌లైన్ ఆటలతో జీవితాలను చేజేతులా ఛిద్రం చేసుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భవాని, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ : విద్యార్థులు ప్రతిభా పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర నాయకుడు శ్రీనునాయక్ అన్నారు. దామరచర్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఎస్ఎఫ్ఐ ఉద్యమాలే కాకుండా పేద, మధ్య తరగతి విద్యార్థుల కోసం ప్రతి సంవత్సరం కామన్ పరీక్షల కంటే ముందు ఇలాంటి ప్రతిభ పరీక్షలు నిర్వహించి విద్యార్థుల్లో ఉన్న భయాన్ని పోగొట్టడంలో కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వీరన్ననాయక్, ఉపాధ్యాయులు సత్యనారాయణ, జాన్‌పీటర్, శ్రీను, హనుమంతు, శంకర్, నాయకులు ఉన్నారు.

స్నేహితుడి కుటుంబానికి రూ.30వేల ఆర్థికసాయం

డిండి: డిండి మండల కేంద్రంలోని మద్యం దుకాణంలో పనిచేస్తున్న సంబు వినోద్‌గౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కాగా ఇతని పదవ తరగతి స్నేహితులు వినోద్ గౌడ్ కుటుంబ సభ్యులకు ఆదివారం రూ.30 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో హరికృష్ణ, సురేష్, భాస్కర్, బల్‌రాం, ఆంజనేయులు, గణేష్, వెంకటేష్, రాము, శంకర్, చంద్రశేఖర్, కర్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి.. ప్రణాళికతో కట్టడి

- లీకేజీలు, మోటార్ల మరమ్మతులపై ప్రత్యేక దృష్టి
- వేసవిలో నీటి కష్టాలను అధిగమించేందుకు చర్యలు


మిర్యాలగూడలోని మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్


మిర్యాలగూడలోని చేతి పంపు దుస్థితి.

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలో తాగునీటి ఎద్దడి అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికార యంత్రాంగం కసరత్తు చేపట్టింది. సక్రమ నీటి సరఫరా కోసం ఏఏ మరమ్మతులు అవసరమో గుర్తించాల్సిందిగా ప్రభుత్వ ఆదేశాలను జారీ చేసింది. ఈ మేరకు వార్డుల్లో పూర్తి స్థాయిలో సర్వే చేయాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తేనే సమస్యలు పరిష్కరించేందుకు ఇప్పటికే నీటి విభాగం అధికారులు, సహాయ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు సేకరించేలా ప్రణాళికను రూపొందించారు. ఈ వారంలో సమగ్ర వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిక పంపించనున్నారు.

బృందాలుగా ఏర్పడి

మున్సిపాలిటీలో వార్డుల సంఖ్యను బట్టి అధికారులు బృందాలుగా ఏర్పడి సర్వే చేస్తున్నారు. ఒక్కొక్క బృందంలో ఒకరు ఏఈ స్థాయి అధికారి కాగా మరో నలుగురు వార్డు ఆఫీసర్లు ఉన్నారు. ఆయా ప్రాంతాల్లో సమస్యలకు గల కారణాల ఏమిటని తెలుసుకుంటున్నారు. అయితే ప్రతి ఏటా వేసవిలో తాత్కాలిక చర్యలను చేపట్టి చేతులను దులుపుకుంటున్నారు. ఆ విధంగా కాకుండా సమస్యలను సక్రమంగా పరిష్కరించకలిగితేనే ప్రయోజనం ఉంటుంది. అయితే గత వేసవిలో మున్సిపల్ పాలకవర్గం ఉండేది. వారి గడువు తీరడంతో అధికారులే ప్రజలకు సమాదానం చెప్పాల్సిన పరిస్థితి ఉంది. ఈ నేపద్యంలో సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలను చేపట్టేందుకు కసరత్తును అధికారులు చేపట్టుతున్నారు.

సమస్య తీవ్ర రూపం దాల్చకుండా

మున్సిపాలిటీలో 48 వార్డులుండగా ఆ వార్డుల్లో అధికారులు నీటి ఎద్దడి సమస్య తీవ్ర రూపం దాల్చకుండా ఉండేందుకు అధికారులు సర్వే చేపట్టనున్నారు. గత వేసవిలో మే నుంచి జూలై వరకు నీటి సమస్య ఎదుర్కొంటున్నారు. ఆగస్టులో కురిసిన వర్షాలకు భూగర్భ జలాలు పెరిగి సెప్టెంబరు వరకు నీటి సమస్య రాకుండా తీరింది. అయితే ఈ సారి మార్చి నెలలోనే పక్కగా ప్రణాళికను రూపొందిస్తే నీటి ఎద్దడిని అధికమించవచ్చని యంత్రాంగం భావిస్తుంది. ప్రధానంగా త్రిపురారం మండలం పెద్దదేవులపల్లి రిజర్వాయర్ నుంచి వచ్చే కృష్ణా జలాలు, అడవిదేవులపల్లి మండలం చిట్యాల నుంచి వచ్చే మిషన్ భగీరథ నీటితో పాటు బోర్లు ఆదారమయ్యాయి. ఇందులోనే ప్రధానంగా తాగునీటి పైపులైన్లు, లీకేజీలు, పైపులైన్ పగుళ్లు, త్రిపురారం మండలం పెద్దదేవులపల్లి రిజర్వాయర్ నుంచి పట్టణానికి ప్రధాన పైపులైన్ల పరిస్థితి కాలనీలో గల మినీ ట్యాంకులు, బోర్లు, చేతి పంపులు, నల్లాలు తదితర వివరాలను సేకరిస్తున్నారు. ప్రధానంగా సమస్య ఎక్కువగా ఉండే శివారు కాలనీలకు ప్రధాన్యమిస్తున్నారు. సమస్య ఉన్న చోట క్షేత్రస్థాయిలో లోతుగా అధ్యాయనం చేస్తున్నారు. ప్రజలతో చర్చించి పరిష్కారానికి మార్గాలను నమోదు చేస్తున్నారు. సమస్యతో పాటు దాని పరిష్కార మార్గాన్ని చూపుతూ నివేదికను తయారు చేసి ప్రభుత్వానికి నివేదిక అందించనున్నారు.

నీటి ఎద్దడి కట్టడికి చర్యలు



మున్సిపాలిటీలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలను చేపడుతున్నాం. ఇప్పటికే పవర్ బోర్లు, చేతి పంపులు వంటి వాటిపై ప్రత్యేక దృష్టిని సారిస్తున్నాం. నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న ప్రాంతంలోకి వాటర్ ట్యాంకులను కూడా సరఫరా చేస్తాం. ఈ వేసవిలో నీటి ఎద్దడి అనేది రాకుండా ఉండేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుంది. నీటి ఎద్దడి రాకుండా ఉండేందుకు ప్రత్యేకంగా కార్యచరణను కూడా రూపొందించడం జరిగింది.

– వెంకన్న మున్సిపల్ డీఈఈ, మిర్యాలగూడ

విద్యా, ఉపాధి కల్పనతోనే సామాజిక అభివృద్ధి


నియామకపత్రాలు అందజేస్తున్న ఏకే ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది అనిల్‌కుమార్

హాలియా : విద్యా, ఉపాధి కల్పనతోనే సామాజిక అభివృద్ధి సాధ్యపడుతుందని ఏకే ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్‌కుమార్ అన్నారు. ఏకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని శ్రీ శ్లోక స్కూల్‌లో నిర్వహించిన మేగా జాబ్ మేళాలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి నిరుద్యోగ యువత తమ నైపుణ్యాలను మెరుగుపర్చుకుని ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. నిరుద్యోగ యువత అభివృద్ధికి ఏకే ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. మెగా జాబ్ మేళాకు నిరుద్యోగుల నుంచి విశేష ఆదరణ లభించింది. ఈ జాబ్ మేళలో సాగర్ నియోజకవర్గం, మిర్యాలగూడ, దేవరకొండ, నల్లగొండ ప్రాంతాల నుంచి నిరుద్యోగ యువతి, యువకులు పాల్గొన్నారు. క్వెస్ క్రాప్, ఫోక్సకాన్ కంపెనీ ప్రతినిధులు అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి, ఎంపికైన వారికి నియామకపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు సునీల్‌రావు, రాధిక, రాజిరెడ్డి, శ్లోక్ స్కూల్ అధ్యాపకుడు రాజేష్, నాయకులు తుమ్మరగోటి రమేష్, ఫౌండేషన్ సభ్యులు మన్నెం కోటి, అనిల్, మహేష్ యాదవ్, శేఖర్ గౌడ్, రాము, మోహన్ చారి, అంజి యాదవ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

కనీస మద్దతు ధర చట్టం చేయాలి

నల్లగొండ టౌన్ : పంటలకు కనీస మద్దతు ధరల చట్టం చేయాలని, పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం వర్తింపజేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ అన్నారు. అదివారం నల్లగొండ మండలం చర్లపల్లిలో రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, ఐద్వా, డీవైఎఫ్ఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. రైతుల పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాలకు వర్తింపజేసి 200 రోజులు పనిదినాలు పెంచి రోజు కూలి రూ. 800 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, భూతం అరుణ, నరేష్ , కార్తిక్, గౌతమ్ రెడ్డి, శ్రవణ్ పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మాణం చేపట్టాలి

నల్లగొండ టౌన్: చర్లపల్లిలో రైతులు పొలాలకు వెళ్లే మార్గంలో కల్వర్టు నిర్మాణం, సీసీ రోడ్డు వేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం చర్లపల్లిలో సీపీఎం పోరుబాట నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. 400మంది చర్లపల్లి రైతులు చెరువు కింద ఉన్న పొలాల దగ్గరికి వెళ్లడానికి చెరువు పక్కన కల్వర్టు నిర్మాణం చేయడం ద్వారా రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటుందన్నారు. వర్షాకాలంలో రోడ్డు వెంబడి జాలునీరు ప్రవహించి నడవడానికి కూడా తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. చెరువు కింద సుమారు 500 ఎకరాల పొలాలకు సంబంధించిన రైతులు ట్రాక్టర్లు ,ద్విచక్ర వాహనాలు వెళ్లడానికి రోడ్డు గుంతల మయం కావడం చెరువు పక్కన నీరు ఉండడంతో దాటడం ఇబ్బంది పడుతున్నారని అన్నారు. చెరువు పక్కన కల్వర్టు నిర్మాణం చేపట్టి చర్లపల్లి నుంచి చెరువు కట్ట వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ పార్టీ పట్టణ కమిటీ సభ్యులు పిన్నపు రెడ్డి మధుసూదన్‌రెడ్డి, దండంపల్లి సరోజ, అరుణ, గుండాల నరేష్, కార్తీక్, మధుసూదన్, గౌతమ్‌రెడ్డి ఉన్నారు.

రంజాన్ ఉపవాసాల కాలమాని ఆవిష్కరణ


మిర్యాలగూడ : మసీద్‌లో కాలమానిని ఆవిష్కరిస్తున్న ముస్లింలు

మిర్యాలగూడ టౌన్ : రాష్ట్ర మైనార్టీ ఆశ్రమ పాఠశాల ఆధ్వర్యంలో ప్రచురించిన రంజాన్ ఉపవాసాల కాలమానిని మస్జీద్ పెద్ద ముసల్లియాన్, సీనియర్ జర్నలిస్టులు ఖాజాహమీదుద్దీన్, మహ్మద్ అస్లాం ఆదివారం పట్టణంలోని మస్జీద్ సరాయే మీరాలంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ మైనార్టీ ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపల్ అరుణ మాట్లాడారు. రాష్ట్ర మైనార్టీ ఆశ్రమ పాఠశాలలో ఆధ్వర్యంలో ముద్రించిన రంజాన్ మాసం ఉపవాస దీక్షల కాలమాని ప్రకారం పాఠశాలలో ఉపవాసం ఉండే విద్యార్థినుల కోసం సహార్, ఇఫార్ ఏర్పాట్లు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. అదే విధంగా వార్షిక పరీక్షలు ఉన్న విద్యార్థులు ఉపవాసం ఉండడం లేదన్నారు. కార్యక్రమంలో ఎంఏ సమీఖాద్రీ, ఎండీ ముజీబ్, ఎంఏ ఖాదర్, ఎండీ.జహీంగీర్, ఎండీ.ఆరిఫ్, ఎండీ మౌలానా, ఎండీ మొయిజ్ తదితరులున్నారు.

ఓట్ల లెక్కింపును పరిశీలించాలి

నల్లగొండ టూటౌన్ : టీచర్స్ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపును జాగ్రత్తగా పరిశీలించాలని మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రామచందర్‌రావు, అభ్యర్థి పులి సర్వోత్తం రెడ్డి, నూకల నరసింహారెడ్డి అన్నారు. నల్లగొండ బీజేపీ కార్యాలయంలో ఆదివారం కౌంటింగ్ ఏజెంట్ల సమావేశంలో వారు మాట్లాడారు. బీజేపీ అభ్యర్థికి పడే ఓట్లను ఎప్పటికప్పుడు నోటుబుక్‌లో నమోదు చేస్తూ ఏవైనా పొరపాట్లు జరిగితే ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఈ సమావేశంలో జాతీయ కిసాన్ మోర్చా కార్యదర్శి గోలి మధుసూదన్ రెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల జిల్లా కన్వీనర్ రమణ , జిల్లా ప్రధానకార్యదర్శి లింగస్వామి, తులసి, రవి గౌడ్, కిషన్, భవాని, హరి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి



హాలియాలో పరీక్ష ప్రశ్న పత్రాలను విడుదల చేస్తున్న ఎంఈఓ కృష్ణమూర్తి

హాలియా : విద్యార్థులు ప్రతిభా పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని అనుముల మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి, ఎస్ఎఫ్ఐ జిల్లా గైడర్ లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు కోరే రమేష్ అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదివారం హాలియా పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ ప్రశ్న పత్రాలను విడుదల చేసి మాట్లాడారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకను వెలిగితీయడంతోపాటు, వారిలోని భయాందోళనను తొలగించేందుకు టాలెంట్ టెస్ట్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పెద్దవూర మండల కార్యదర్శి సాయి, అనుముల మండల కార్యదర్శి వర్షిత్, అంజి, శివ తదితరులు పాల్గొన్నారు.

సాగునీరు విడుదల చేయాలని ఆందోళన


నకిరేకల్ : గోరెంకలపల్లి శివారులో ఆందోళన చేస్తున్న రైతులు

నకిరేకల్ : వానాకాలం ప్రారంభం నుంచి డి–40 కాల్వద్వారా తమ గ్రామాలకు వచ్చే కాల్వకు సాగు నీరు విడుదల చేయడం లేదని ఆరోపిస్తూ నకిరేకల్ మండలం గోరెంకలపల్లి శివారులో తిప్పర్తి–నకిరేకల్ రహదారిపై గోరేంకలపల్లి, మామిడాల రైతులు ఆందోళనకు దిగారు. పానగల్ ఎస్ఎల్‌బీసీ డీ 40 కాల్వ ద్వారా ఎల్–11 కాల్వ తూముకు షట్టర్ అమర్చి నీరు విడుదల చేయడం లేదని ఆరోపించారు. డీ 40 కాల్వ పరిధిలో 39 తూములు ఉండగా కేవలం ఎల్–11 కాల్వ తూముకు మాత్రమే షట్టర్ పెట్టి నీరు రాకుండ చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. వేంటనే అధికారులు తూము షట్టర్ ను తొలగించి నీరు విడుదల చేయాలని కోరారు.

ప్రతి ఒక్కరూ దైవ చింతన అలవర్చుకోవాలి


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

డిండి: ప్రతి ఒక్కరూ దైవ చింతనను అలవర్చుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. ఆదివారం డిండి మండల కేంద్రంలో నిర్వహించిన గంగా భవాని బోనాల పండుగ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడారు. గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ముదిరాజ్ సంఘం సభ్యులు ఎమ్మెల్యేను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. బోనమెత్తిన మహిళలు గ్రామ పురవీధుల గుండా తిరుగుతూ ఆలయానికి చేరుకొని గంగమ్మ తల్లికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతినేని వెంకటేశ్వరరావు, సిరాజ్‌ఖన్, హరికృష్ణ, సాయికుమార్, శ్రీనువాసులు, ప్రేమ్‌కుమార్, కాశన్న, లక్ష్మణ్, సుధాకర్, రాఘవేంద్ర, రాములు, సలయ్య, బాలయ్య , వెంకటేష్ పాల్గొన్నారు.

భక్తిభావాన్ని పెంపొందించుకోవాలి


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : ప్రజలు భక్తిభావాన్ని అలవర్చుకోవాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం దామరచర్ల మండలం గణేష్‌పాడు గ్రామంలో గల శ్రీ హనుమా సీతా సమేత రామలక్ష్మణుల ఆలయంలో ధ్వజస్తంభ, బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

నిబంధనలకు అనుగుణంగా సహకరించాలి


సమావేశంలో మాట్లాడుతున్న మల్లికార్జునచారి

మిర్యాలగూడ : శ్రీవిశ్వకర్మ కార్పెంటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రూపొందించుకోని ఆమోదించుకున్న బైలా నిబంధనలకు అనుగుణంగా కార్పెంటర్స్, కష్టమర్లు సహకరించాలని యూనియన్ అధ్యక్షుడు కొండోజు మల్లిఖార్జునచారి అన్నారు. ఆదివారం చింతపల్లి బైపాస్ రోడ్డు వద్ద యూనియన్ కార్యాలయంలో సీనియర్ కార్పెంటర్స్‌తో ఏర్పాటైన బైలా కమిటీ సమావేంలో యూనియన్ విధివిధానాలు, హక్కులు, బాధ్యతలు, సభ్యుడి హక్కులు, బాధ్యతలు హక్కులు, విధివిధానాలకు సంబంధించిన శాశ్వత బైలాను ప్రవేశపెట్టి ఆమోదించారు. ఈ సందర్భంగా కొండోజు మల్లిఖార్జున్ మాట్లాడారు. కార్పెంటర్స్ హక్కులకై , సమస్యల పరిష్కారానికై పోరాటం చేయాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం


సమావేశంలో మాట్లాడుతున్న ప్రభావతి

మిర్యాలగూడ అర్బన్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం పూర్తిగా విఫలమైందని ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పోలెబోయిన వరలక్ష్మి, పాలడుగు ప్రభావతి అన్నారు. ఆదివారం మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఏ ఒక్క హామీ అమలు చేయలేదని విమర్శించారు. మహిళలకు విద్యా, వైద్యం అందించడంలో విఫలమైందని మండిపడ్డారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తామన్నారు. సమావేశంలో నాయకులు అరుణ, బీబమ్మ, పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరంతో పేదలకు మేలు


హాలియాలో ఉచిత వైద్యశిబిరంలో మాట్లాడుతున్న సీఐ జనార్దన్ గౌడ్



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ప్రజలు

హాలియా : ఉచిత వైద్యశిబిరాలతో పేదలకు ఎంతో మేలు జరుగుతుందని హాలియా సీఐ జనార్దన్ గౌడ్ అన్నారు. స్థానిక ఆదిత్య కేర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన ఉచిత గుండె వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గుండెపోటుకు గురైన వ్యక్తులకు వెంటనే సీపీఆర్ చేయడం ద్వారా వారి ప్రాణాలను కాపాడే అవకాశం ఉందన్నారు. ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలని సూచించారు. అనంతరం నిర్వహించిన వైద్య శిబిరంలో సుమారు 500 మంది రోగులు పాల్గొన్నారు. వారికి డాక్టర్లు వివిధ పరీక్షలను ఉచితంగా నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు చీదళ్ల లింగయ్య, మిట్టపల్లి కిరణ్ సహకారంతో ఉచితంగా రాగి జావ, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య కేర్ ఎండీ డాక్టర్ నులక రవీందర్‌రెడ్డి, డాక్టర్లు రాఘవేందర్‌రెడ్డి, పృథ్వీరెడ్డి, హార్దిక్, పవన్ తేజ, ఇంద్రసేనారెడ్డి, పాల్వాయి వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, బీఎల్ఎన్ రెడ్డి, చెన్ను వీరారెడ్డి, రిక్కల ధనుంజయ రెడ్డి, నెన్ను నర్సిరెడ్డి, నులక వెంకట్ రెడ్డి, చీదల్ల లింగయ్య, చిట్టిపోలు సురేందర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

కొండమల్లేపల్లి: ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ జెడ్పీటీసీ సలహాదారుడు పస్నూరి యుగేందర్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని మలక్‌పేట యశోద హాస్పిటల్ వారి సౌజన్యంతో పస్నూరి యుగేందర్‌రెడ్డి సహారారంతో ఆదివారం కొండమల్లేపల్లిలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. మొత్తం 20 మంది వైద్యుల బృందం మొత్తం 202 మంది వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేని ఆంజనేయులుయాదవ్, మలక్‌పేట్ యశోద ఆస్పత్రి సీనియర్ మేనేజర్ వాసు, కిరణ్‌రెడ్డి, క్యాంప్ ఇన్‌చార్జ్ శ్రీధర్, వైద్య బృందం పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం


పెద్దఅడిశర్లపల్లి ప్రగతి ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్ తెలుగు మీడియం పాఠశాల 2000–2001 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం కొండమల్లేపల్లిలోని సాగర్ రోడ్డులోని కెఆర్‌కె ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం చిట్టెడి ప్రభాకర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, శ్రీనివాస్, చంద్రమౌళి, చక్రాదర్, రామకృష్ణ, యాదయ్య, పూర్వ విద్యార్థులు రూపేందర్, నాయిని అనిల్‌రెడ్డి, రమావత్ రాములునాయక్, జంగయ్య, బూడిద శ్రీనివాస్‌యాదవ్, వీరబోయిన రామాంజనేయులు, మణిపాల్‌రెడ్డి, చెన్నగొని సుధాకర్, గీత, స్వాతి, షమీమ్ పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి మండలంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో 2007–2008 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని మాంగల్య ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వడ్లపల్లి చంద్రారెడ్డి, ఉపాధ్యాయులు తంగేళ్ల వెంకట్‌రెడ్డి, బొమ్మ వెంకటరమణ, నారాయణ, గణేష్, సరళ, శోభారాణి, పూర్వ విద్యార్థులు శివారెడ్డి, మునావత్ రమేష్, పవన్, శర్మ, శిరీష, సునిత, అంజలి, నరేష్, సతీష్, ఆంజనేయులు, గణేష్ పాల్గొన్నారు.

పెద్దవూర : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2010 –11 సంవత్సరం పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకొని నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. గురువులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు విజయారెడ్డి, వెంకన్న, ప్రభాకర్, కొండలు, శ్రీహరి, సతీష్, సంతోషి, మంజుల, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.


కొండమల్లేపల్లి : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు


పెద్దవూర : నాటి గురువులను సన్మానిస్తున్న విద్యార్థులు